పసుపు ధర @₹10,511

మెట్‌పల్లి, ఫిబ్రవరి18: మెట్‌పలి వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం పసుపు రకాలకు పలికిన ధరలు ఇలా ఉన్నాయి. పసుపు కాడి(కొమ్ము) క్వింటాల్‌కు గరిష్ట ధర ₹10,511, కనిష్ట ధర ₹4,816, పసుపు గోళ (మండ)కు గరిష్ట ధర ₹9,511, కనిష్ట ధర ₹3,001వేలు, పసుపు చూరకు క్వింటాల్‌కు గరిష్ట ధర ₹8,351, కనిష్ట ధర ₹5,899 ధర పలికినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు మార్కెట్‌లో 5,078 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేశామన్నారు.

వృద్ధురాలికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వైద్య శిబిరానికి స్పందన

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 18: మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం జగ్గసాగర్‌లో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరానికి జగ్గసాగర్‌తోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన సుమారు వంద మందికి రేకుర్తి కంటి వైద్యులతో పరీక్షలు నిర్వహించారు. ఇక్కడ జీపీ కార్యదర్శి ప్రశాంత్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇల్లెందుల శ్రీనివాస్, కార్యదర్శి రాకేశ్, కోశాధికారి వేణుగోపాల్, గడ్డం శంకర్‌రెడ్డి, వెల్ముల శ్రీనివాస్‌రావు, పిడుగు తిరుపతి రెడ్డి, జవుడి రవి, లింగం, క్లబ్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

రాయికల్, ఫిబ్రవరి18: ఇటిక్యాలో మంగళవారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత హాజరయ్యారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు బర్కం మల్లేశ్, మండల కోఆర్డినేటర్ తురగ శ్రీధర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వెల్ముల ప్రతాప్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొండపల్కల రత్నాకర్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్లు ఎలగందుల ఉదయశ్రీ, మారంపెల్లి రాణి, కొల్లూరి వేణు, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు స్పందన సాగర్‌రావు, మండల ఎస్సీ విభాగం అధ్యక్షుడు నీరటి శ్రీను, మండల సమన్వయ కమిటీ సభ్యులు కంటే గంగారాం, రాజేందర్‌గౌడ్, మరిపెల్లి నారాయణగౌడ్, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు రొట్టే శ్రీనివాస్, గ్రామయూత్ విభాగం అధ్యక్షుడు కొక్కెర చంద్రశేఖర్, నేతలు అనుమల్ల మహేశ్, రుక్కు, రఘునాథ్, సోమన్నయాదవ్, లక్ష్మి, సిరికొండ రాజు, మల్లారెడ్డి, రవి, కనకయ్య, కట్లె రాజు, అరవింద్, శ్రీకాంత్, గుర్రపు సురేశ్, పెద్దులు, మహిళా నేతలు రాధక్క, గంగు, విజయ, లత ఉన్నారు.

పాఠశాల కోసం స్థల పరిశీలన

కోరుట్ల, ఫిబ్రవరి 18: పట్టణ శివారు జంబి గద్దె సమీపంలోని ప్రభుత్వ స్థలంలో నవోదయ పాఠశాల ఏర్పాటు కోసం మంగళవారం ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి ఆర్వీ కర్ణన్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నంబర్ 923లో ప్రభుత్వానికి చెందిన సుమారు 50ఎకరాల భూమిని అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఇక్కడ కోరుట్ల ఆర్డీవో జీవాకర్‌రెడ్డి, తహసీల్దార్ కిషన్ ఉన్నారు.

వైద్య సిబ్బందితో సమీక్ష

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 18: కల్లెడ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జిల్లా మాతాశిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్‌రెడ్డి వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ దవాఖానలో నార్మల్ డెలివరీలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఇక్కడ వైద్యాధికారి సౌజన్య, దవాఖాన సిబ్బంది ఉన్నారు.

స్కాలర్‌షిప్ అందజేత

మల్యాల (కొడిమ్యాల), ఫిబ్రవరి 18: మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 15 మంది విద్యార్థులకు మలబార్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ₹8వేల చొప్పున మంగళవారం కళాశాలలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మోతే శివరామకృష్ణ విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేశారు.

₹50వేల జరిమానా

కొడిమ్యాల, ఫిబ్రవరి 18: గంగారాం తండా గ్రామానికి చెందిన భూక్యా రామేశం బైండోవర్ నిబంధనను ఉల్లంఘించడంతో ₹50వేల జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్ తెలిపారు. రామేశం గతంలో గుడుంబా విక్రయించి పట్టుబడగా తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించడంతో రెండోసారి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయగా, ₹50వేల జరిమానా విధించినట్లు చెప్పారు. ఇక్కడ ఎక్సైజ్ ఎస్ఐ మేఘమాల, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మాట్లాడుతున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

వేదికపై నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మారుతీనగర్, ఫిబ్రవరి 18: యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మంగళవారం మెట్‌పల్లి పట్టణంలోని నరేంద్ర జూనియర్ కళాశాల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే గురువులు, తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. విద్యార్థులు స్నేహభావంతో కులం, మతం బేషజాలకు పోవద్దన్నారు. పక్కా ప్రణాళికతో చదివితే అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు కళాశాల యాజమాన్యం కృషి చేయాలని సూచించారు. గతేడాది ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 18: యూసుఫ్‌నగర్ గ్రామానికి చెందిన మహ్మద్ సుమేర్ సోమవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం తిమ్మాపూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మంగళవారం అతడి మృతదేహం స్వగ్రామానికి రావడంతో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, మాజీ సర్పంచ్ ఎనుగందుల సత్యనారాయణగౌడ్, నాయకులు అచ్చ చంద్రశేఖర్, శ్రీనివాస్, గంగాధర్, తదితరులు ఉన్నారు.

ఎల్లమ్మ జాతరకు హాజరు

మాదాపూర్ గ్రామంలో కొనసాగుతున్న రేణుకా ఎల్లమ్మ జాతరలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ఆర్‌బీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు చీటి వెంకట్రావు, పీఏసీఎస్ చైర్మన్ గడ్డం ఆదిరెడ్డి, బీఆర్ఎస్ నేతలు, గౌడ సంఘ సభ్యులు, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ లక్ష్యాలను అమలు చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సత్యప్రసాద్, అధికారులు

- రాష్ట్ర సీఎస్ శాంతికుమారి
- ప్రభుత్వ పథకాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- హాజరైన కలెక్టర్ సత్యప్రసాద్, అధికారులు

జగిత్యాల, ఫిబ్రవరి18: ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలపై అమలుపై మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తాగునీటి సరఫరా, రబీ పంటలకు సాగునీరు, విద్యుత్‌సరఫరా, రేషన్‌కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతుభరోసా పథకాల అమలుపై సుదీర్ఘంగా చర్చించి, కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఎస్‌మాట్లాడుతూ, 17వేల మెగావాట్ల విద్యుత్ పీక్ డిమాండ్‌కు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగించాలన్నారు. స్థానికంగా ఏవైనా ఇబ్బందులుంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. మిషన్ భగీరథ, అమృత్ కింద చేపట్టిన తాగునీటి పథకాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతుభరోసా అమలు చేస్తున్నామని తెలిపారు. ఏవో, ఏఈవో పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేసి రైతు భరోసా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలంలో ఎరువులు స్టాక్ ఉండే విధంగా పర్యవేక్షించాలన్నారు. ఆన్, ఆఫ్ విధానంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే వేసవిలో తాగునీటి ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు రానివ్వద్దన్నారు. మిషన్ భగీరథలో ఇబ్బందులుంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రేషన్‌కార్డు వెరిఫికేషన్‌పై సమీక్షిస్తూ, ప్రజాపాలన అర్జీలు, గ్రామసభలలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రేషన్‌కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. సంక్షేమహాస్టళ్లు, కస్తూర్బాగాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లత, డీఆర్డీవో రఘువరణ్, ఇన్‌చార్జి డీపీవో మదన్‌మోహన్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

రిశ్వంత్

రాయికల్, ఫిబ్రవరి 18: అల్లీపూర్ పాఠశాలకు చెందిన విద్యార్థి పీ రిశ్వంత్ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 16న జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ ఎంపిక పోటీల్లో రిశ్వంత్ ప్రతిభ చూపాడు. ఈ నెల 20 నుంచి 23వరకు వికారాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థిని ఏఏపీసీ చైర్మన్ అంజలి, ఉపాధ్యాయులు అభినందించారు.

అడ్మిషన్ల కోసం ప్రచారం

కళాశాలలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

మల్యాల(కొడిమ్యాల), ఫిబ్రవరి 18: మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు అడ్మిషన్ల కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులకు డిగ్రీ కళాశాలలో కల్పిస్తున్న వసతులపై అవగాహన కల్పించారు. ఇక్కడ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు నరేందర్‌రెడ్డి, తిరుపతి, శ్రీనివాస్, ప్రకాశ్, వేణు ఉన్నారు.

నైపుణ్య సామర్థ్యాలపెంపుపై శిక్షణ

కోరుట్ల, ఫిబ్రవరి 18: పట్టణంలోని టీజీ ఆర్టీసీ డిపో గ్యారేజ్‌లో మంగళవారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాలతో ఆర్టీసీ ఉద్యోగులకు వృత్తి నైపుణ్య సామర్థ్యాల పెంపుపై డిపో మేనేజర్ మనోహర్ అవగాహన కల్పించారు. పోటీ ప్రపంచంలో రాణించడానికి అనుసరించాల్సిన వ్యూహాలు, వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొనే అంశాలపై సూచనలు చేశారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో కే రాము

పరీక్షలకు సన్నద్ధం కావాలి: డీఈవో

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 18: విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా పదో తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని డీఈవో కే రాము సూచించారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని పురానిపేట్ గర్ల్స్ హైస్కూల్, గర్ల్స్ ప్రైమరీ పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి తరగతి గదుల్లో విద్యార్థులు చెబుతున్న పాఠాలను పరిశీలించారు. ప్రణాళికాబద్ధంగా చదివి పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలల్లోని పలు రికార్డులను పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ, నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఇక్కడ హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

మేడిపల్లి, ఫిబ్రవరి 18: మండల కేంద్రంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి రాము మంగళవారం తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాటాడారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. బోధన పద్ధతులు, పాఠశాల పనివేళలు తప్పకుండా పాటించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక్కడ ఎంఈవో ఆకుల లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

సేవ చేసేవారినే గెలిపించాలి:ఎమ్మెల్సీ

మేడిపల్లిలో మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

మేడిపల్లి, ఫిబ్రవరి 18: సేవ చేసే వ్యక్తికే ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని పీఎన్ఆర్ గార్డెన్‌లో విలేకరులతో మాట్లాడారు. అక్రమార్జన కోసమే పలువురు అభ్యర్థులు ఎన్నికల్లో పోటీటికి దిగుతున్నారని, తమ ఓటుతో వారికి బుద్ధి చెప్పాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించే వారిని ఎమ్మెల్సీగా గెలిపించాలన్నారు. ఇక్కడ ఎస్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందంగౌడ్, ఉపాధ్యక్షుడు శనిగారపు రవి, జిల్లా అధ్యక్షుడు మచ్చ శంకర్, ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, తదితరులు ఉన్నారు.

యూరియా కోసం బారులు

సహకార సంఘం వద్ద యూరియా కోసం వచ్చిన రైతులు

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 18: పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట రైతులు యూరియా కోసం రైతులు బారులుతీరారు. కొందరికే యూరియా బస్తాలు రావడంతో, మిగతావారు నిరాశతో వెనుదిరిగారు. అధికారులు స్పందించి వెంటనే అందరికీ సరిపడేలా యూరియా తెప్పించాలని నిరసన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో యూరియాకు కొరత లేకుండా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు కష్టాలు తప్పడం లేదని పలువురు రైతులు ఆవేదన చెందారు.

ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే

ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న బంజారా నాయకులు

జగిత్యాల, ఫిబ్రవరి 18: బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బంజారాభవన్ వద్ద సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి(భోగ్ భండార్) ఉత్సవాలకు మంగళవారం ఎమ్మెల్యే హాజరయ్యారు. ఇక్కడ మాజీ వైస్‌చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ లైబ్రరీ డైరెక్టర్ చెట్‌పల్లి సుధాకర్, దశరత్ నాయక్, భూక్యా నరేందర్, అజ్మీరా సంతోష్‌నాయక్, అరుణ్, ప్రభాకర్, నందునాయక్, ధర్మాజీపేట్ చిరంజీవి, రాజునాయక్, సంఘం సభ్యులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న ఎమ్మెల్యే సత్యం

మల్యాల (కొడిమ్యాల), ఫిబ్రవరి 18: మల్యాల మండలం నూకపల్లికి చెందిన చెవులమద్ది స్రవంతి (గర్భిణి) సోమవారం కరీంనగర్‌లోని ఓ దవాఖానలో మృతి చెందగా, మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. కాగా, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారికి ₹10వేల ఆర్థిక సాయం అందించారు. ఇక్కడ నాయకులు దొంగ ఆనందరెడ్డి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, శనిగారపు తిరుపతి, లక్ష్మణ్, జలందర్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

'హే చికిత' షూటింగ్ ప్రారంభం

సారంగాపూర్/జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 18: అభినవ్ మణికంత, దివిజా ప్రభాకర్, తన్మయి ప్రధాన పాత్రల్లో.. ధన్‌రాజ్ లెక్కల దర్శకత్వంలో నిర్మిస్తున్న హే చికిత చిత్రం షూటింగ్‌ను మంగళవారం సారంగాపూర్ మండలం నాగునూర్, లచ్చక్కపేటలో ప్రారంభించారు. అమరావతి మూవీ మేకర్స్, సుందరకాండ మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై గరుడవేగ అంజి, అశోక్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పృథ్వీరాజ్, దేవీప్రసాద్, ప్రభాకర్, డైరెక్టర్ వీరశంకర్, బలగం సుజాత, గంగవ్వ, ముక్కు అజయ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు. ఇక్కడ నిర్మాతలు గరుడవేగ అంజి, అశోక్, కళాశ్రీ గుండేటి రాజు, తదితరులు ఉన్నారు.

షూటింగ్‌ను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

క్రీడలతో మానసికోల్లాసం

జగిత్యాల, ఫిబ్రవరి 18: క్రీడలు విద్యార్థుల్లో మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని ఎంఈవో భీమయ్య పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లె, విద్యానగర్ గౌతమ హైస్కూల్ విద్యార్థులకు ఎడ్ల అంగడి రామాలయం ఆవరణలో వార్షిక స్పోర్ట్స్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో భీమయ్య, స్కూల్ చైర్మన్ కంది కైలాసం క్రీడలను ప్రారంభించారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులు క్రీడా జ్యోతిని వెలిగించారు. పిరమిడ్స్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో టీచర్లు

మేడిపల్లి, ఫిబ్రవరి 18: ఆల్ఇండియా ఇంటర్ డిస్ట్రిక్ట్, జాతీయ స్థాయి సబ్ జూనియర్ హ్యాండ్‌బాల్ పోటీలకు భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం జవ్వాజి అశోక్, వ్యాయామ ఉపాధ్యాయుడు పెసరి తిరుమలేశ్ మంగళవారం తెలిపారు. అంతడుపుల శ్రీహర్ష, కొత్తపల్లి హర్షవర్ధన్, ఆడ కృష్ణ, గుండేటి ప్రణీత్, జిల్లా మణి అమృత్, తొట్ల రిషివర్ధన్, పుప్పాల రఘువీర్‌ను ఉపాధ్యాయులు అభినందించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ చెక్కపెల్లి అరుణ, మాజీ ఎంపీటీసీ పల్లి అర్జున్, ఏఎంసీ చైర్మన్ డిండిగాల లావణ్య, నేతలు చెక్కపెల్లి రఘు, బసవరాజుల రాజు, నాంపల్లి లక్ష్మి, నర్సయ్య, టీచర్లు ప్రసాద్, శ్రీధర్, నజీ మా సాహేబా, ఎండీ అఫ్సర్, నరేందర్, జయశ్రీ, రమేశ్, నీలిమ, సంధ్యారాణి, రాణి, నవ్య, తదితరులు ఉన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 18: ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవని ఎస్ఐ అనిల్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని గండి హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద నిత్యం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 18: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం పట్టుకున్నట్లు మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లపై మెట్‌పల్లి ఎస్ఐ కిరణ్‌కుమార్ కేసు నమోదు చేశారు.

ఆరాధ్యదైవం సేవాలాల్

జగిత్యాల, ఫిబ్రవరి12: సంత్‌సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవమని అదనపు కలెక్టర్ బీఎస్ లత పేర్కొన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవ వేడుకల సందర్భంగా బంజారా భవన్‌లో వారి చిత్రపటానికి పూలమాలాంకరణ చేసి జయంతోత్సవాన్ని నిర్వహించగా, అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఇక్కడ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్, డీఈవో రాము, జిల్లా ఎస్ఈ సాలియానాయక్, డివిజనల్ ఇంజినీర్ జవహర్‌నాయక్, తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీవో వాసవి, తదితలు ఉన్నారు.

ట్రేడింగ్ చేస్తున్నరు

జగిత్యాల, ఫిబ్రవరి18: ఉపాధ్యాయులు పాఠాలు చెప్పకుండా ట్రేడింగ్ చేస్తున్నారని డీఈవోకు విద్యార్థులు, పేరెంట్స్ సోమవారం ఫిర్యాదు చేసిన విషయం ఆలస్యంగా తెలిసింది. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ జడ్పీహెచ్ఎస్‌లో ఇద్దరు ఉపాధ్యాయులు పాఠాలు చెప్పకుండా.. ఆన్‌లైన్ ట్రేడింగ్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, డీఈవో రాము ఫిర్యాదు చేసిన విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతిలో 60 మంది విద్యార్థులుంటే.. కేవలం ఇద్దరే ఫిర్యాదు చేయడానికి రావడం అనుమానంగా ఉందని, విచారణ చేపట్టాలని ఎంఈవోతో మాట్లాడారు. అనంతరం వారు ఫిర్యాదు వాపస్ తీసుకున్నారు.

పీహెచ్‌సీ తనిఖీ

కథలాపూర్, ఫిబ్రవరి 18: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. అన్ని విభాగాలను పరిశీలించి, సిబ్బందికి సూచనలు చేశారు. పీహెచ్‌సీలో రోజుకు ఎంత మందికి వైద్యం అందిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, డీపీఎం రవీందర్, వైద్యాధికారులు సింధూజ, రజిత, సూపర్‌వైజర్ శ్రీధర్ ఉన్నారు.

ఓబులాపూర్‌లో నర్సరీకి సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్న డీఆర్డీవో రఘువరన్

మొక్కలు ఎండిపోన్వివద్దు

మల్లాపూర్, ఫిబ్రవరి 18: వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లోని వన నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఆర్డీవో రఘువరన్ సూచించారు. మంగళవారం హుస్సేన్‌నగర్, ఓబులాపూర్, దాంరాజ్‌పల్లి గ్రామాల్లో ఈజీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన నర్సరీలను పరిశీలించారు. మొక్కల సంరక్షణ కోసం ఎప్పటికప్పుడు తగిన నీళ్లు అందిచాలని, ప్రత్యేకంగా నెట్‌తో తయారు చేసిన షెడ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. మొక్కలు ఎండిపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక్కడ ఎంపీడీవో శశికుమార్ రెడ్డి, ఏపీవో సతీశ్, తదితరులు ఉన్నారు.

మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

సారంగాపూర్, ఫిబ్రవరి 18: శ్రీ దుబ్బ రాజేశ్వరస్వామి జాతర బ్రహ్మోత్సవాలకు హాజరై భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తహసీల్దార్ జమీర్ పేర్కొన్నారు. మంగళవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వరస్వామి ఆలయ ఆవరణలో మహా శివరాత్రి జాతర ఉత్సవాలపై ఆయా శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఇక్కడ ఎంపీడీవో చౌదారపు గంగాధర్, జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి, ఏఈ ప్రవీణ్, ఆలయ ఈవో అనూష, ఎంపీవో సలీం, ఏఈ రాజమల్లయ్య, వైద్యాధికారి రాధ, ఎస్ఐ దత్తాద్రి, తదితరులు ఉన్నారు.

సైనికుడికి సన్మానం

మెట్‌పల్లి, ఫిబ్రవరి 18: ఆర్మీలో విధులు నిర్వర్తిస్తున్న మెట్‌పల్లి పట్టణానికి చెందిన దాణవేని మనోజ్‌ను మంగళవారం ఆర్ఎస్ఎస్ నేతలు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఇక్కడ విశ్రాంత ఎంఈవో ఆనందరావు, సంఘ్ నాయకులు గుంటుక గంగాధర్, గుండు ప్రభాకర్, తోపారపు నాగయ్య, బెజ్జారపు మురళి, చెన్నయ్య, మోహన్, దాణవేని గ